## టీబీ నివారణకు అడల్ట్ బీసీజీ టీకాలు

**రాయచోటి గ్రామీణ, జులై 4, ప్రభాతవార్త:**

రాయచోటి మండలం మాధవరం గ్రామ పంచాయతీ గురికానివారిపల్లి, ఇరివాండ్లపల్లె నాగిరెడ్డిగారిపల్లె, యండపల్లి గ్రామ పంచాయతీ జంగంరెడ్డిగారిపల్లెలో గురువారం క్షయవ్యాధి (టీబీ) నివారణకు ముమ్మరంగా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 05 జులై 2024


## రాష్ట్ర హైకోర్టు ఎజిపిగా గడికోట దివ్యతేజ

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎజిపిగా రాజంపేటకు చెందిన గడికోట దివ్యతేజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజంపేట కోర్టులో సుదీర్ఘకాలం పాటు దివ్యతేజ న్యాయవాదిగా పనిచేసి రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా ప్రస్తుతం ఉన్నారు. దివ్యతేజ తండ్రి గడికోట రామచంద్రనాయుడు రాజంపేట కోర్టులో 4 దశాబ్దాలుగా న్యాయవాదిగా ఉంటూ స్థానికంగా సురపరిచితుడు. అనేకమార్లు ప్రభుత్వ న్యాయవాదిగా కూడా రామచంద్రనాయుడు పనిచేయడం జరిగింది. గడికోట దివ్యతేజను రాష్ట్ర హైకోర్టు ఎజిపిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అవ్వడం పట్ల రాజంపేట బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ న్యాయవాదిగా దివ్యతేజ కూడా తండ్రిలాగా రాణించాలన్న అకాంక్షను వీరు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా దివ్యతేజ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా తన నియామకం చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# లెక్క తేలాల్సిందే

- జమా ఖర్చుల లెక్కల వివరాలు చెప్పాలి - రాటిఫికేషన్ చేయాల్సిన అవసరం ఏంటి - ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, కృష్ణచైతన్య

**కడప కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**

నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి, ఎన్ని నిధులు తెచ్చారు, ఏఏ అవసరాలకు ఎంత వాడారు, ఖర్చు చేసినది ఎంత, మిగులు ఎంత వాటి వివరాలు, జమ ఖర్చులు లెక్క చెప్పాలని కడప కార్పొరేషన్ నిధులకు సంబంధించిన వివరాల గురించి కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కడప పాలక వర్గం సభ్యులకు స్వేచ్ఛ లభించినట్లయిందని మీరు ప్రశ్నించవచ్చని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. 50 మంది కార్పొరేటర్లలో నేను ఒక్క దాన్నే టీడీపీ కార్పొరేటర్‌గా గెలిచానని, అటువంటిది టీడీపీ ప్రభుత్వం వచ్చాక మాట మాత్రమైనా చెప్పకుండా పెన్షన్ల పంపిణీలో మాకు సమాచారం ఎందుకు ఇవ్వలేదక్క అని కడప ఎమ్మెల్యేని కార్పొరేటర్ ఉమాదేవి ప్రశ్నించింది. అందరి కార్పొరేటర్ల మాదిరే మీరు కూడా మీకు ప్రత్యేక ఏమీ లేదు. దీనికి ప్రొటోకాల్ ఏమీ లేదని, ఇది ప్రభుత్వ కార్యక్రమమని ఎవరైనా పాల్గొనవచ్చు. ఎమ్మెల్యే వస్తే మీకు తెలియదా, మీకు ప్రత్యేకంగా కిరీటం పెట్టి పిలవాలా.. ఆలంఖాన్‌పల్లె ఏమన్నా మీకు మాత్రమే సొంతమా అని ఎమ్మెల్యే మాధవి తిరిగి ప్రశ్నించారు. దీంతో సభ్యులంతా ఒక్కసారి ఆశ్చర్యానికి గురయ్యారు. కమిషనర్ జోక్యం చేసుకొని వేరే సబ్జెక్టులోకి వెళ్లిపోయారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సావధానంగా కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ సమాధానం చెప్పారు. గురువారం కడప నగరపాలక సంస్థలో డిప్యూటీ మేయర్ సయ్యద్ ముంతాజ్ బేగం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఎక్స్ అఫీషియో మెంబర్లుగా ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, కృష్ణచైతన్యరెడ్డిలు హాజరయ్యారు. మహిళా కార్పొరేటర్లు కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సభ ప్రారంభమైంది. అజెండాపై చర్చించారు. ప్రతిదానికి రాటిఫికేషన్ చేయాల్సిన అవసరం ఏమున్నదని, సభ్యులకు తెలియాల్సిన అవసరం లేదా అని కార్పొరేటర్లు పాకా సురేష్, మగ్బుల్ సభలో ప్రశ్నించారు. సభలో చర్చ పెట్టిన తరువాతనే ప్రారంభించాలన్నారు. కానీ మీరు రాటిఫికేషన్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. పనులకు సంబంధించిన బిల్లులు ఇచ్చి రాటిఫికేషన్ పెడుతున్నారు. ఇది సరైన విధానం కాదని, సభ ముందు ఉంచి చర్చ జరపాలి. 50 మంది సభ్యులు ఉన్నారు. బిల్స్ వాటి వివరాలు ఎవరికి ఇచ్చింది తెలియాలని కోరడంతో ఇందుకు ఎమ్మెల్యే మాధవిరెడ్డి కూడా సభ్యులతో ఏకీభవించారు. 14, 15 ఫైనాన్స్ నిధులు, అమృత 2.0 నిధులు పనులు, స్వచ్ఛభారత్ నిధులు వాటి వివరాల గురించి సభకు వివరాలు తెలపాల్సిందిగా కోరారు. 40 డివిజన్‌లో శానిటేషన్ వర్కర్లు తక్కువగా ఉన్నారని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని మరో సభ్యుడు బాలస్వామిరెడ్డి సభలో లేవనెత్తారు. గత జగన్ ప్రభుత్వ నిర్వహణ కారణంగా టీచర్ల కొరత ఏర్పడిందని మెగా డీఎస్సీ ద్వారా చంద్రబాబు ప్రభుత్వం భర్తీ చేస్తోందని ఎమ్మెల్యే మాధవిరెడ్డి సభలో వెల్లడించారు. కడప నగరంలో స్మశానాల వాటికలు అధ్వానంగా ఉన్నాయన్నారు. వాటి అభివృద్ధి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. 9వ డివిజన్‌లో కరెంటు సమస్య అధికంగా ఉందని, కరెంటు కోత విధిస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్ కొత్తది ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గంగాదేవి సభ దృష్టికి తెచ్చారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు బాలస్వామిరెడ్డి, షఫీ, బాబు, మల్లికార్జున, మహిళా కార్పొరేటర్లు సభలో ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి

**రాయచోటి, జులై 4, ప్రభాతవార్త:**




స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లో వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జేసీ పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం తెగువ భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణరావు, బీసీ సంక్షేమశాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ ఏవో గోవింద్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తన తండ్రిని మోసగించి తమ ఆస్తిని రాయించుకున్నారని పోలీసులకు ఫిర్యాదు

**కలికిరి, జులై 4, ప్రభాతవార్త:**

మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో తమ తండ్రి ఎస్.మల్లయ్యను తన పెద్దనాన్న రాచయ్యు కుమారుడు బాలగంగాధర్‌తన తండ్రి మల్లయ్యను మోసగించి తమ భూమిని రాయించుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని బాధితుడు ఎస్.వీరభద్రయ్య గురువారం కలికిరి సీఐ మోహన్‌కు ఫిర్యాదు చేశాడు. వివరాలిలా ఉన్నాయి. పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో ఎస్.బాలయ్యకు ఇద్దరు కుమారులు. ఎస్.రాసయ్య, ఎస్.మల్లయ్య, కుమార్తె సుభద్రమ్మలున్నారు. బాలయ్య మృతి చెందగా ఆ భూమిని బాలయ్య భార్య నాగమునెమ్మకు బదిలలీ చేయడం జరిగింది. ఆ విషయంలో రాచయ్య కుమారుడు బాల గంగాదర్ తన తండ్రి మల్లయ్యకు మాయ మాటలు చెప్పి నిరక్షరాస్యుడని గ్రహించి మద్యం తాపించి తమ తండ్రికి రావాల్సిన భూమిని రాయించుకోవడం జరిగింది. ఆ విషయంపై బాలగంగాదర్‌ను ప్రశ్నించగా బాలగంగాధర్, అతని సోదరుడు వెంకట రమణ తమపై దౌర్జన్యానికి పాల్పడి భూముల వద్దకు వస్తే చంపుతామని బెదిరిస్తున్నారని హత్యాయత్నం సైతం పాల్పడ్డారని బాధితుడు వీరభద్రయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇరువర్గాలను పిలిపించి విచారించి తమకు న్యాయం చేస్తానని బాధితునికి చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ మల్లయ్యను మోసగించి అతనిపై దౌర్జన్యానికి పాల్పడిన బాలగంగాధర్, వెంకటరమణలపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం బీజేపీకి తగదు




**బ్రహ్మంగారిమఠం, జులై 4 ప్రభాతవార్త :**

కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు రమేష్‌లు పేర్కొన్నారు. గురువారం దేశవ్యాప్త బంద్‌లో భాగంగా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని, కేంద్ర, రాష్ట్ర యొక్క విద్యాహక్కులను కాలరాస్తూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్‌టీఏ లాంటి సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. , నీట్ పరీక్షను రాసి నష్టపోయిన విద్యార్థులను కేంద్రం ఆదుకోవాలని ఎన్ఈటీ పరీక్ష రద్దు పై నైతికంగా కేంద్ర విద్యాశాఖమంత్రి రాజీనామా చేయాలన్నారు. విశ్వ విద్యాలయాలో విద్యార్థులపై కేసులు పెట్టడం సమంజసం కాదని, పాఠశాలల మూసివేతలు ఆపాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫెలోష్ షిప్‌లు పెంచాలని, విశ్వ విద్యాఆయలలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి సందీప్, నాయకులు అరవింద్, దేవా, కాశి తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లేయులను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి

**బద్వేలు అర్బన్ , జులై 4 ప్రభాతవార్త :**

ఆంగ్లేయులను ముప్పుతిప్పలు పెట్టి గడగడలాడించిన మన్యం మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు మీనాక్షిరెడ్డి అన్నారు. గురువారం అల్లూరి 127వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాట పటిమ పొందిన మహనీయులలో అల్లూరి సీతారామరాజు ఒకరని ఇటువంటి వారి జయంతి కార్యక్రమాలు జరుపుకోవడం మన కర్తవ్యమన్నారు. నాడు ఆయన చూపించిన, తెగువ, సాహసమే నేటి స్వాతంత్ర పునాదికి నాంధి అయిందన్నారు. ఈకార్యక్రమంలో పెన్షనర్స్ అసోసయేషన్ గౌరవాధ్యక్షులు గడి పుల్లం రాజు, అసోసియేట్ అధ్యక్షులు పుల్లయ్య, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్లపాటి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు ప్రసాద్, సుబ్బరాయుడు నరసరాజు, చిన్నరాయుడు, తదితరులు పాల్గొన్నారు.




## కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

**బద్వేలు, జులై 4 ప్రభాతవార్త:**




కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీడీపీవో శ్రీదేవి అన్నారు. స్థానిక సభాభవన్‌లో భారత న్యాయ సంహిత చట్టాలపై అవగాహనన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీటిని అవగాహన చేసుకుని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పట్టణాలలోను, గ్రామాలలోను ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తెలియజేసి కొత్త చట్టాలు ఉపయోగించుకునే విధానాన్ని ఈసందర్భంగా తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, ఈ చట్టాల వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఏదైనా జరిగినపుడు పోలీసులకు సమాచారం చేరవేసే విధంగా మహిళలలో ధైర్యం నింపాలన్నారు. వీటివలన ఉన్న ప్రయోజనాలను అంగన్వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, మహిళా పోలీసులు అవగాహన సదస్సు ద్వారా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్ ప్రతిరూప్, సూపర్‌వైజర్లు సుబ్బలక్షుమ్మ, అరుణ, సువర్ణ, విజయ, సుగుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిన్న వైసీపీ... నేడు టీడీపీ

: కొండలను సైతం ఆక్రమిస్తున్న కబ్జాదారులు : రెవెన్యూ కార్యాలయానికి కూత వేటులో కబ్జా

: నిద్ర పోతున్న అటవిశాకాధికారులు : బద్వేలులో చెరువులు, తిప్పలే లక్ష్యంగా కబ్జాలు

**బద్వేలు, జులై 4 ప్రభాతవార్త :**

బద్వేలులో కబ్జారాయుళ్లు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వాలు మారాయంటే వారికి అనుకూలంగా ఉన్న అనుచరగణం కబ్జాలకు యత్నిస్తున్నారు. చెరువులు, తిప్పలే లక్ష్యంగా కబ్జాలకు పాల్పడుతూ దోచుకుంటున్నారు. నిన్న వైసీపీ వారు మాదంటే నేడు టీడీపీ అధికారంలోకి రావడంతో మాదని ఇరువర్గాలు తిప్పకు గాలం వేశారు. గోపవరం మండల పరిధిలోని రెవెన్యూ కార్యాలయం పక్కనే సర్వేనెం. 1623, 1624లో కబ్జాలకు యత్నిస్తున్నారు. నాటి ప్రభుత్వంలో వైసీపీ నాయకులు నకిలీ పట్టాలు సృష్టించి తిప్పపై కన్నేశారు. మొత్తం సర్వే చేయించి తిప్పను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రభుత్వాలు మారడంతో వెనకడుగు వేశారు. అయితే కొంతమంది టీడీపీ నాయకులు వారి అనుచరగణంతో వెళ్లి 80 పట్టాలు మావి ఉన్నాయని అంటున్నారు. అయితే వీరిద్దరి మధ్యలో గ్రేటర్ రాయలసీమకు చెందిన వారు పేదల చేత గుడిసెలు వేయిస్తున్నారు. ఇది ఎవరి స్థలం కాదని పేదలకు పంపిణీ చేయాలని వారు వాధిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులుగాని, అటవిశాఖాధికారులు గాని పట్టించుకోలేదు. ఇది అటవి శాఖకు సంబంధించిన భూమి అని ఇన్ని రోజుల తర్వాత అటవిశాఖాధికారులు గురువారం గుడిసెలు వేసుకున్న పేదలను ఖాళీ చేయాలని హెచ్చరించారు. అటవిశాఖకు సంబంధించిన భూమి అయితే రెవెన్యూ అధికారులు పట్టాలు ఎలా ఇస్తారని కొంతమంది ప్రశ్నించారు. తిప్పకు ఎలా పట్టాలు ఇస్తారని, నకిలీ పట్టాలు తయారుచేసి తిప్ప మాదని వైసీపీ నాయకులు అన్నారు. నేడు టీడీపీ అధికారంలోకి రావడంతో మాది అని వారు అంటున్నారు. ఇంత జరుగుతున్నా అటవిశాఖ నుంచి గార్డు మాత్రమే వెళ్లి హెచ్చరిస్తే భయపడేవారు ఉన్నారా? ప్రస్తుతం పేదలు వేసిన గుడిసెలపై రెవెన్యూ అధికారులు మాత్రం మాకు సంబంధం లేదని చేతులెత్తేస్తున్నారు. రెవెన్యూ అధికారులే మాకు పట్టాలు ఇచ్చారని ఇరు పార్టీలు చెబుతుంటే అటవిశాకాధికారులు మాత్రం మా భూమి అంటున్నారు. ఎవరి భూమి అనేది రెవెన్యూ, అటవిశాఖాధికారులు తేల్చులేకపోవడం మధ్యలో కబ్జాదారులు మాది అనడం ఇదంతా కాదని గ్రేటర్ రాయలసీమ సంఘం పేదల పక్షానా మాకు కావాలని ఇరువురు గొడవలకు దిగుతున్నారు. బద్వేలు కబ్జాలకు అడ్డా అని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇంత జరుగుతున్నా ఏ పార్టీ అగ్రనాయకులు గాని, ఉన్నతాధికారులు గాని, స్థానిక అధికారులు గాని స్పందించిన పాపాన పోలేదు. నామ్‌కేవాసి అటవిశాఖ సిబ్బంది వచ్చారే తప్ప లేకపోతే పట్టించుకునే నాధుడే లేడు. ఏదేమైనా తిప్పకు కన్నేసి కబ్జా చేస్తుంటే ప్రేక్షకపాత్ర వహిస్తున్న అధికారులు ఇలాగే ఉంటే బద్వేలులో చెరువులు, కొండలు సైతం పూర్తిగా కనుమరుగవుతాయి. ఇప్పటికే అనేక తిప్పలు, చెరువులు, కబ్జాదారు ల కబంధ హస్తాలలో ఇరుక్కుపోయి, అధికారులు పట్టించుకోక కోట్లరూపాయల ప్రజాధనాన్ని అధికారులు గాలికొదిలేశారు. రానురాను బద్వేలు అంతా కబ్జాలు అవుతుంటే సరైన అధికారులు లేకపోవడం వలన రెచ్చిపోతున్నారని పట్టణవాసులు వాపోతున్నారు.



## స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన యోధుడు అల్లూరి

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 04, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన యోధులలో అల్లూరి సీతారామరాజు ఒకరని కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య నాగరాజు కొనిఆడారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సంధర్భంగా గురువారం స్ధానిక కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యోగివేమన యూనివర్సిటి ప్రొద్దుటూరులో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహజ్వాలా శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే ప్రాణాలు అర్పించిన యోధుడు అని కేవలం 27ఏళ్ల వయస్సులోనే నిరక్షరాసులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో బ్రిటిష్ సామ్రాజ్యమునే మహాశక్తిని ఢీ కొని స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించాడు. అతడు చేసిన సేవలను ప్రజలు అతనికి మన్యం వీరుడు అనే బిరుదు ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆచార్య డాక్టర్ కె.వి రమణయ్య, హెడ్ ఆఫ్ ధ డిపార్ట్‌మెంట్ ఆచార్య జయచంద్రారెడ్డి, ఆచార్య జయరామిరెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పీలేరు, జులై 04 ప్రభాతవార్త:**

పట్టణంలో ఉన్న అన్ని విద్యాసంస్థలు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ, రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సాయిసంపత్ ఆధ్వర్యంలో గురువారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం మౌనంగా పట్టిపట్టనట్లు ఉండడం విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు అఖిల్, ఇర్ఫాన్, ఆరీఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షుకూర్ పిక్చర్ ప్యాలెస్ తనిఖీ చేసిన ఆర్డీవో

**పీలేరు, జులై 04 ప్రభాతవార్త:**

పట్టణంలోని షుకూర్ పిక్చర్ ప్యాలెస్ సినిమా థియేటర్‌ను అన్నమయ్య జిల్లా ఆర్డీఓ రంగస్వామి తనిఖీచేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు మేరకు థియేటర్‌లో తనిఖీలు నిర్వహించామని, నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందన్నారు.

## ప్రజా సమస్యలపై దష్టి సారించండి

**పీలేరు, జులై 04 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలోని స్థానిక ప్రజా సమస్యలపై దష్టి సారించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మండల శాకాధికారులను కోరారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పట్టణ, గ్రామ శివార్లలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై దష్టి సారించి తమ వరకు ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు





**బద్వేలు అర్బన్, జులై 4 ప్రభాతవార్త :**

పట్టణంలోని సిద్దవటం రోడ్ ఫైర్ ఆఫీసు వెనుక వైపున వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు గత ఆరు రోజుల పాటు ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో టిటిడి వేద పండితులు మనోహరాచార్యులు, ఎ.నరసింహాచార్యులు బృంధం, హరికృష్ణాచార్యులు, దినేష్ కృష్ణ, వెంకటేశాచార్యులు, పవన్ కుమార్ చార్యుల వేద మంత్రాలతో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చివరి రోజు గురువారం చతుర్థానార్చన, చక్రస్నానం, సాయంత్రం మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ, అనంతరం మహాదా ఆశీర్వచనంతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పట్టణంలోని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, కంచర్ల గంగిరెడ్డి, మాడపూరు వెంకట రమణ, సిరిగిరి నారాయణ, నాగూరు సిద్దయ్య, చీదెళ్ళ వెంకటరమణయ్య, సూరి సుబ్బారావు, కటారు పీరయ్యతో పాటు తుంగా శేషయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తారు జగదీష్, అనిత్, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, సర్వేయర్ పెంచలయ్య, సాయి, హరీష్, ధనలక్ష్మీ, రుక్మిణి , ద్రాక్షాయణి దేవి తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొని తీర్థ, ప్రసాదాలు అందించారు.



# అధికారులతో తప్పు చేయించిన నాయకులను వదిలే ప్రసక్తే లేదు

కలికిరి, జులై 4, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో అధికారులతో తప్పులు చేయించిన వైసీపీ నాయకులను వదిలే ప్రసక్తే లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల స్థాయి అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలికిరి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి కలికిరి ఎంపీడీవో రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి చేసిన అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అనంతరం ఆయన మాట్లాడుతూ కలికిరి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత తమ నల్లారి కుటుంబానికే దక్కుతుందన్నారు. కలికిరి ఎంతో ప్రశాంతంగా ఉన్న మండలాన్ని వైసీపీ నాయకులు జూదం, క్రికెట్ బెట్టింగ్, నీలి చిత్రాలు ప్రదర్శించడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి నాశనం చేశారన్నారు. కలికిరి మండలంలో అధికారులతో ఉపాధి పనులు చేయకున్నా చేసినట్లు అధికారులపై ఒత్తిడి తెచ్చి బిల్లులు చేసుకొని కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేసినట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. పదవులు శాశ్వతం కాదు, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయాలనే మహోన్నతాశయంతో తమ నల్లారి కుటుంబం కృషి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కలికిరి మండలంలో ఉద్యోగులుగా ఉండి అవినీతికి పాల్పడ్డ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మండలంలో మంచి నీటి, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఉద్యోగులపై తమకు ఎలాంటి కక్ష సాధింపులు లేవని గత ప్రభుత్వంలో అధికారులు వైసీపీ నాయకుల ఒత్తిడితోనే తప్పులు చేశారని ఇప్పుడు ప్రస్తుతం అలాంటివి జరగకుండా జాగ్రత్తగా తమ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి నిజమైన అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, టీడీపీ సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతి, కలికిరి మండలం మాజీ ప్రత్యేక ఆహ్వానితులు కె.సహదేవరెడ్డి, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, సర్పంచులు ఎ.రెడ్డిరామ్, సైఫుల్లా, జావీద, కలికిరి పంచాయతీ తెదేపా యువ నాయకులు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి, కలికిరి ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ విజయ్‌కుమారి, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్, కలికిరి పంచాయతీ ఈవో



గురుమోహన్, కలికిరి మండలం వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి, పంచాయతీ శాఖాధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ట్రాన్స్‌కో ఏఈ ముజీబుర్ రహమాన్, పశుసంవర్ధకశాఖాధికారులు, వెటర్నరీ ఇరిగేషన్, పశుసంవర్ధకశాఖ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎలాంటి ఘటనలు జరగకుండా కలికిరి సీఐ మోహన్ బందోబస్తు చర్యలు చేపట్టారు. మండల స్థాయి సమీక్షా సమావేశం విజయవంతంగా జరిగేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ఎంపీడీవో రామకృష్ణను ఏవో వేమ నారాయణను ఈవో ఆర్డీ పరశురాంను, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్రను, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

## మన్నెం దొర 'సీతారామరాజు' జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:



విప్లవ వీరుడు, అగ్గిపిడుగు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు రాజంపేటలో గురువారం ఘనంగా జరిగాయి. ఆర్అండ్‌బీ బంగ్లా సమీపంలోని అల్లూరి సీతారామరాజు గారి విగ్రహానికి రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే ఆర్‌డిఓ మోహనరావు అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు కూడ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ విప్లవ వీరుడు, అగ్గిపిడుగు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఆనాడు ఆంగ్లేయులతో తుపాకులతో పోరాటం చేసి పోరాడి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొరి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మర్రి రవి, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్‌చైర్మెన్ పోలి మురళీరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సుబ్బరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మెన్ భాస్కర్‌రాజు, పెద్దకారంపల్లి ఎంపీటీసీ బాబు, పెద్దకారంపల్లి సర్పంచ్ సుబ్బరాజు, మున్సిపల్ కౌన్సిలర్‌లు నవీణ్ శెట్టి, వడ్డే రమణ, సుబ్బరామిరెడ్డి, పట్టణ కన్వీనర్ కృష్ణారావు, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, శ్రీనివాసులు యాదవ్, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ దండుగోపి, జడ్పీటీసీ పెంచలయ్య, చికెన్ శ్రీను, మదనగోపాలపురం ఎంపీటీసీ మధు, రెడ్డయ్య, మహిళా నాయకురాలు మిరియాల సురేఖ, సుజాత, క్షత్రియసంఘం నాయకులు పాల్గొన్నారు.

## నీట్ అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

రాయచోటి గ్రామీణ, జులై 4, ప్రభాతవార్త:




దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ సందర్భంగా రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని మాసాపేట హైస్కూలు, చిన్న ముక్కపల్లి హైస్కూలు తదితర విద్యా సంస్థలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హయాంలో ఇప్పటికే 65 సార్లు పేపర్లు లీకులు అయ్యాయన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల కారణంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మోదీ దీనిపై విద్యాశాఖామంత్రితో చర్చించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ పేపర్ లీక్‌లో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వంశీరెడ్డి, వెంకటేశ్వర్లు, హరి, వెంకటరమణ, శివమణి నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జా సంజీవరెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి గ్రామీణ, జులై 4, ప్రభాతవార్త:



రాయచోటి మండలం బొట్ల చెరువుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బొజ్జా సంజీవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కడపలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం కడపలో సంజీవరెడ్డిని వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీకా ప్రతి ఒక్కరికి ఆరోగ్య సంజీవని

తంబళ్లపల్లె, జులై 4, ప్రభాతవార్త:



బీసీజీ టీకా ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో సంజీవనిలా పని చేస్తుందని కోసువారిపల్లి డా.మునికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని సచివాలయాల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో బీసీజీ టీకా కార్యక్రమం ముమ్మరంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం బీసీజీ టీకా ఎంతో ఉపయోగకరమని దీంతో పాటు 60 ఏళ్ల పైబడిన వారు క్షయ వ్యాధి నివారణతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మారుమూల గ్రామాల్లోని ప్రజలు వర్షాకాలం దృష్ట్యా డయేరియా నివారణ చర్యలపై శ్రద్ధ చూపాలన్నారు. ఈబీసీజీ వ్యాక్సిన్ 60 ఏళ్ల పైబడిన వారు గతంలో క్షయ వ్యాధి బారిన పడిన వారు వారి సన్నిహితులు కచ్చితంగా వేసుకోవాలని సూచించారు. గురువారం మండల వ్యాప్తంగా 156 మందికి బీసీజీ వ్యాక్సిన్ వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణ నాయక్, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

తంబళ్లపల్లె, జులై 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు స్థానిక అధికారులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు బ్రహ్మయ్య అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటంచేసి ప్రాణత్యాగం చేసిన అల్లూరి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని తెలిపారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తంబళ్లపల్లె మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, విద్యార్థులు అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం కార్యదర్శి రమణ, భద్రయ్య, విశ్వం భరదర నాయుడు, శ్రీరాములు, వీఆర్‌ఏలు, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

చిన్నమండెం, జూలై 4, ప్రభాతవార్త :

మండలంలోని రాయచోటి - మదనపల్లె ప్రధాన రహదారిలో గురువారం ఎస్ఐ రమేష్‌బాబు వాహనాల తనిఖీ చేశారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని తనిఖీ చేశారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న దేవగుడిపల్లెకు చెందిన యువకునికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించి పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వ్యక్తి బలవన్మరణం

ముద్దనూరు, జూలై 04, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని చిన్న దుద్యాల గ్రామానికి చెందిన 46సంవత్సరాల గండి ఓబులేసు గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ దస్తగిరి తెలిపిన వివరాలు మేరకు చిన్న దుద్యాల గ్రామ పొలాల్లో నెల్లూరుకు చెందిన తిరుపతి రెడ్డి తార ప్లాంట్ వద్ద వాచ్‌మేన్‌గా పని చేస్తున్న ఓబులేసు ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు ఇంటి వద్ద నుండి వెళ్లి మరుసటి రోజు ఉదయం 6గంటలకు ఇంటికి వచ్చేవాడు. బుధవారం ఓబులేసు ప్లాంటు వద్దకు డ్యూటికి వెళ్లి గురువారం ఇంటికి రానందున, ఉదయం ప్లాంట్ వద్దకు వెళ్లి చూడగా రూములో ఫ్యానుకు లుంగీతో ఉరి వేసుకొని చనిపోయినాడు. చనిపోయిన వ్యక్తి వాచ్‌మేన్‌గా పనిచేయుచున్న ప్లాంటు వద్ద కొన్ని మోటార్లు కనబడకుండా పోయిన విశయంలో ప్లాంటు ఓనరు ఏమైనా అంటాడని భయపడి ఉరి వేసుకొని చనిపోయినట్లు, భార్య గండి రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 04, ప్రభాతవార్త:



పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం మాస శివ రాత్రి వేడుకలు ఘణంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండి స్వామి వారికి రుద్ర అభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం ఆరు గంటలకు గణపతి నవగ్రహ రుద్ర హోమములు తదనంతరం సాయంత్రం స్వామి వారికి అమ్మవార్లకు అర్జిత కళ్యాణ కార్యక్రమములు ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామ్ రెడ్డి, పాలకమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## నూతన చట్టాలపై అవగాహన

దువ్వూరు, జూలై 04, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోదండరామ స్వామి దేవాలయం నందు గురువారం నాడు భారతీయ న్యాయ సంహిత చట్టాలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీలు, మహిళ పోలీసులు, సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా చాపాడు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ, ఓఎస్డీ అడ్వకేట్ మాధవి లతలు హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న మహిళలకు, విద్యార్థినులకు సమాజంలో జరిగే నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు వీలుగా అంగన్వాడీలు, మహిళా పోలీసులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్త నేర చట్టాలపై గ్రామీణ ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త చట్టాలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగే సమస్యలపై ప్రతి వారం పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. తద్వారా గ్రామాల్లో నేరాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఐసీడీఎస్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బాల్య వివాహాలను కూడ అరికట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, అంగన్వాడి కార్యకర్తలు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం

ఖాజీపేట, జూలై 04, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన ఖాజీపేటలోని శ్రీ శక్తి భవణంలో గురువారం నాడు ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేషన్ అశ్విని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహిళా చట్టాలు, సేవలు, గృహహింస విభాగము, బాలల చట్టాల టోల్ ఫ్రీ నెంబర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్‌వైజర్స్ భారతి, జహరాబి, శ్రీదేవి, రమాదేవి, మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంద్‌కు మద్దతు పలికిన విద్యాసంస్థలు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 04, ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతో పాటు నీట్, నెట్ లీక్‌కు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం విధ్యార్ధి సంఘం నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త బంద్ విజయవంతమైంది. పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్, డిగ్రీకళాశాలలు, పాఠశాలలు అన్ని తిరుగుతూ విధ్యార్ధి సంఘాల నాయకులు విద్యాసంస్థలను మూసివేయించారు. ఈ సంధర్భంగా పలువురు విధ్యార్ధి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, నీట్, నెట్ లీకుకు కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష రాసి నష్టపోయిన విధ్యార్ధులకు నష్టపరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. బీజేపి ప్రభుత్వం విద్యాహక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందన్నారు. పాఠశాలల మూసివేతను ఆపాలని, యూనివర్సిటీల్లో విధ్యార్ధులపై అక్రమ కేసులు ఆపాలన్నారు. నీట్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. అన్ని విధ్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ప్రేమ్, రాయలసీమ విధ్యార్ధి సంఘం నాయకురాలు హరిత, పీఎస్వీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్, ఆల్‌ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు ప్రేమ్, జాకీర్, లింగమయ్య, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.



## గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే

కడప వైద్యవిభాగం, జులై 4, ప్రభాతవార్త:



నగరంలోని వైసీపీ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి చెందిన సాయిబాబా పాఠశాలలో గాయపడిన విద్యార్థులను ఎమ్మెల్యే మాధవిరెడ్డి గురువారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘన సన్మానం..

కడప వైద్యవిభాగం, జులై 4, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీగా సి.రామచంద్రయ్య ఎన్నికైన శుభసందర్భంగా గురువారం కడప జిల్లా టీడీపీ కార్యదర్శి చలిపతిరావు, కొండాయపల్లె గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఆయనను అభినందించి ఘనంగా సన్మానించారు.

## ఎరువులు, పురుగు మందుల దుకాణాలు తనిఖీ

పెండ్లిమర్రి, జులై 4, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని ఎరువులు, విత్తనాలు, మరియు పురుగు మందుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్‌రెడ్డి, పోరుమామిళ్ల మండల వ్యవసాయాధికారి ఓబులేసులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు దుకాణాల స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలు, ఇన్‌వాయిస్‌లు పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు నిర్దేశించిన మేరకు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన యువకుడు

వీరబల్లి,జెలై04,ప్రభాతవవార్త :



మండలంలోని తాటిగుంటపల్లె పంచాయితీలో పిచ్చిగుంటపల్లెకి చెందిన కత్తి వెంకటరమణ(28), బుధవారం రాత్రి కరెంటు తీగ తగిలి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తాటిగుంటపల్లె సమీపంలో అదే గ్రామూనికి చెందిన మోటకట్ల బాబు, రామ్మోహన్ రెడ్డి అనే వ్యక్తులు కలసి అడవి ప్రాంతంలో తోటల వద్ద అడవి పందుల కోసం ఒక కిలోమీటరు కరెంటు వైరు లాగి రాత్రంతా అలాగే ఉంచడం జరిగిందని గ్రామస్తులు తెలుపుతున్నారు. అదే సమయంలో వెంకటరమణ అతనితో పాటు మోహన్, భాస్కర్, రమేష్‌లు కలసి అడవి జంతువుల కోసం వేటకు వెళ్లారు. ఈ నేపథ్యంలో వెంకటరమణ అనే వ్యక్తి తీసిన కరెంటు వైరును గమనించకుండా పోవడంతో అక్కడ తీసన కంరెంటు వైర్‌కు తగులుకుని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అతనితే పాటు వెళ్లిన వ్యక్తులు అది గమనించి వెంటనే గ్రామంలోనికి వచ్చి వారి కుటుంభ సభ్యులకు తెలిపారు. ఆ సమయంలో హుటా హుటిన వారు వెళ్లి మరణించిన వెంకటరమణను చూసి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారిన్ని చేరవేశారు. అందిన సమాచారం మేరకు అక్కడికి పోలీసులు వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి వెంకటరమణ మృతదేహాన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమర్టం నిమిత్తం తరలించారు. ఇతనికి భార్య, సంవత్సరం వయసుగల కుమారుడు కలరని వారి బంధువులు తెలిపారు. స్థానిక సమాచారం మేరకు కేసఉ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అలాగే కంరెంటు వైరు తీసిన వ్యక్తులు పరారిలో ఉన్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## బాలసుబ్రమణ్యంను కలసిన కమ్మపల్లె టిడిపి నాయకులు

వీరబల్లి,జెలై04,ప్రభాతవవార్త :



మండలంలోని సోమవరం పంచాయితీ కమ్మపల్లెకు చెందిన తెలుగుదేశం నాయకులు నాగసుబ్బయ్య నాయుడు, నగరాజ నాయుడులు రాజంపేట తెలుగుదేశం ఇన చార్జి సుగవవాసి బాలసుబ్రమణ్యం ను గురువారం కలసి పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్బంగా వారు మండలానికి సంబందించిన పలు విషయాలు మాట్లాడారు. పార్టీకి వెన్నుదన్నులా ఉన్నవారికి అన్నివిధాలుగా సహాయం చేయాలని వారు ఆయనను కోరినట్లు సమాచారం. అంతేగాకుండా మండలంలో లోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన అన్ని సమస్యలు త్వరలోనే తీరుస్తానని తలిపినట్లు వారు తెలిపారు.

## వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు రామచంద్ర హఠాన్మరణం

కడప వైద్యవిభాగం, జులై 4, ప్రభాతవార్త:



వడ్డెర సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గొడ్డెలగల రామచంద్ర హఠాన్మరణం చెందారు. ఆయన మృతి పట్ల కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు బత్తల లింగమూర్తి, జిల్లా అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి నారాయణ, నాయకులు బత్తల జానకీరామ్, రాయచోటి రామకృష్ణ, సింహాద్రి, మంజుల సుబ్బరాయుడు, కుంచెం వీరయ్య ఇతర వడ్డెర సంఘం నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురువారం స్వగృహం అయిన చిలేంకపల్లిఅలో అంత్యక్రియలకు వెళ్లి ఆయన మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన గొడ్డలి గల రామచంద్ర వడ్డెర సంక్షేమ సంగానికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలు మరువలేనివని సంఘానికి తీరని లోటని తెలిపారు.

## కడప సమస్యలపై డీజీపీకి వినతి

కడప వైద్యవిభాగం, జులై 4, ప్రభాతవార్త:

కడప టీడీపీ జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి గురువారం విజయవాడలోని డీజీపీని కలిసి కడపలోని సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిసిన అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, జులై 4, ప్రభాతవార్త:

కడప నగరంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ రామచంద్రయ్యను గురువారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు దుర్మరణం

ఓబులవారిపల్లె, జులై 4, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం రెడ్డిపల్లికట్ట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపల్లి అరుంధతివాడకు చెందిన రెడ్డి పాక వెంకటేశ్వర్లు(25)వెలకచెర్ల సుబ్బరాయుడు(25) మృతి చెందినట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే వెంకటేశ్వర్లు భార్య గర్భంతో ఉండడంతో గురువారం రాత్రి డెలివరీకి తీసుకెళ్లాలని సుమోను బాడుగకు తీసుకొని వెళ్లగా రాజంపేట వెళ్తుండగా రాజంఎపేట నుంచి తిరుపతి వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే ఇరువురు యువకులు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం కోసం రైల్వేకోడూరుకు తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. బంధువుల రోధనలతో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## రాజంపేటలో ప్రశాంతంగా విద్యాసంస్థల బంద్

రాజంపేట అర్బన్, జూలై 04, ప్రభాతవార్త:




నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీను నిరసిస్తూ ఐక్య వేదిక సంఘాల వేదికగా గురువారం జరిగిన దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ రాజంపేటలో ప్రశాంతంగా జరిగింది. రాజంపేట పట్టణంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ అలాగే ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలు మూసివేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విధ్యార్థి సంఘం(పిడియస్ యూ), భారత విధ్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర నేతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, సర్వేపల్లి మాట్లాడుతూ దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనీ విని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్‌టీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత విధ్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మొరపెట్టుకున్న ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడ తక్షణమే స్పందించి నీట్ మీద తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించకుంటే ఆందోళణ కార్యక్రమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు నాని, సుదర్శన్, యశ్వంత్, ప్రవీణ్‌కుమార్, సాయి, ఇమ్రాన్, చందు, ప్రసాద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బంద్ విజయవంతం

గాలివీడు, జులై 4(ప్రభాతవార్త):
దేశవ్యాప్తంగా గురువారం పాఠశాలలు, కళాశాలలకు బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడంతో మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలలు స్వచ్ఛంధంగా మూసి వేయాలని విద్యార్థి సంఘ నేతలు కోరడంతో యాజమాన్యాలు బంద్‌ను పాటించారు. అసమర్థంగా పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్‌టీఏను రద్దు చేయాలని, నీట్ పరీక్షలపై సమగ్ర విచారణను జరపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ బంద్ నిర్వహించామని ఏపీఎస్ఎఫ్ కడప, చిత్తూరు ఉమ్మడి జిల్లాల విద్యార్థి సంఘం నాయకులు కిరణ్‌కుమార్ తెలిపారు.

# వేరుశెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి



వీరపునాయునిపల్లె, జూలై 4, ప్రభాతవార్త ః
వేరుశెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబు అన్నారు. వీరపునాయునిపల్లె మండలంలోని వీరపునాయునిపల్లె, గోనుమాకులపల్లె గ్రామాల్లో గురువారం సాగులో ఉన్న వేరుశెనగ పంటను పరిశీలించారు. ప్రస్తుతం లద్దెపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, వీటి తల్లి పురుగులు లేత గోధుమరంగులో ఉండి ఆకుపైన, అడుగు భాగాన నూగుతో కప్పి గుడ్లు పెడతాయన్నారు. పిల్ల పురుగులు గుంపులుగా ఉండి ఆకుపైన పత్రహరితాన్ని గోకి తినివేసి జెల్లెడగా మారుస్తాయన్నారు. బాగా ఎదిగిన పురుగులు ఆకులను తిని వేస్తాయని తెలిపారు. పగలివేళ ఈ పురుగులు చెట్ల అడుగు భాగాన దాగి ఉండి రాత్రిపూట మొక్కలను ఆశించి ఆకులను పూర్తిగా తినివేస్తాయన్నారు. వీటి నివారణకు థయోడికార్బ్ 200గ్రాములు, లేదా ఫ్లూబెండమైడ్ 40మి.లీల మందును 200లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే విత్తిన 20 నుండి 25రోజుల్లోపు గొర్రుతో అంతకృషి చేసి కలుపును నివారించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, రైతుసేవా కేంద్రాల సిబ్బంది రామాంజులు, బాషా, గురునాయక్‌లు పాల్గొన్నారు.

# విప్లవజ్యోతి అల్లూరిసీతారామరాజు



వేంపల్లె, జూలై 4, ప్రభాతవార్త ః
స్వర్గీయ అల్లూరి సీతారామరాజు విప్లవజ్యోతి అని, స్వర్గీయ కొణిజేటి రోశయ్య రాజకీయ భీష్మాచార్యుడని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లెలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని, కొణిజేటి రోశయ్య 91వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వారి గురించి తులసిరెడ్డి వివరించారు. అల్లూరి, రోశయ్యల జీవితాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం అని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ టి.సుబ్రహ్మణ్యం, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వేమా నాగరాజ, సయ్యద్ మదార్, రవి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



పులివెందుల, జూలై 4, ప్రభాతవార్త ః
పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి భారతి సూచించారు. తొండూరులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం వంటలు తప్పనిసరిగా, రుచికరంగా చేయాలని తెలిపారు. అక్కడ వండిన వంటలను ఆమె తిన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండూరు వాసి కువైట్‌లో గుండెపోటుతో మృతి

అట్లూరు, జులై 4, ప్రభాతవార్త:



మండలంలోని కొండూరు గ్రామం కొత్తకోటపాడు కాలనీ వాసి గురువారం గంప చిన్న నరసింహులు కుమారుడు గంప చిన్న పెంచలయ్య 55 వయసు ఆకస్మికంగా కువైట్ గ్రైన్ అధాన్ వైద్యశాలలో గుండె సర్జరీ జరుగుతుండగా ఆకస్మికంగా మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గంప చిన్న పెంచలయ్య జీవనోపాధి నిమిత్తం గత 25 సంవత్సరాల నుండి ఇండియా నుండి కువైట్‌కు వస్తూ పోతూ వెళ్లేవారు. కువైట్ లో గృహ నిర్మాణ పనుల వద్ద బుధవారం గుండెపోటు వస్తుందని తమ కుమారులకు వాయిస్ మెసేజ్ పెట్టి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గురువారం గుండెకు సర్జరీ జరుగుతుండగా అకస్మాత్తుగా మృతి చెందారు.పెంచలయ్య మృతితో కొండూరు గ్రామంలో విషాదఛాయలు అమలు కున్నాయి.మృతునికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె కలరు.మృతుదేహాన్ని నేడు ఇండియాకు తీసుకొచ్చేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు మృతుని సమీప బంధువు బత్తల వెంకటసుబ్బయ్య తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

మదనపల్లె, జులై 4 ప్రభాతవార్త :
రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే షాపు యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు రమణరావు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలన్నారు. అంతేకాకుండా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. నకిలీ అమ్ముతున్నట్లు విచారణలో తెలిసినట్లు అయితే షాపులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. షాపుల్లో రిజిష్టర్లను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిందిగా సూచించారు. తనిఖీల్లో భాగంగా పది టన్నుల క్యాల్షియం, నైట్రైట్ ఎరువ విలువ రూ.5.4లక్షలకు అమ్మకపు నిలుపుదల చేసినట్లు తెలిపారు. అనధికార సంస్థ ఎరువులు విత్తనాలు ఏవైనా అమ్మకానికి ఉంచినట్లై అయితే వెంటనే సంబంధిత స్టాకును సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాల వద్ద ప్రైజ్ లిస్టును డిస్‌ప్లే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ అధికారి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



## పండ్ల మార్కెట్లో వ్యాపారుల

# చేతివాటం

- విక్రయాల్లో నిలువునా దోపిడి
- వినియోగదారులు జేబుకు చిల్లు
- ఏమరుపాటుతో ఫ్రూట్స్ మార్పిడి



మదనపల్లె, జులై 4 ప్రభాతవార్త:
మదనపల్లె ఫ్రూట్స్ మార్కెట్లు బెంగుళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు, ఆర్టీసి బస్టాండుల్లో తోపుడు బండ్లపై కనిపిస్తాయి. ప్రత్యేకంగా మార్కెట్ అంటూ లేకపోయినా ఇక్కడ జరిగే మోసాలు అన్ని ఇన్ని కావనే చెప్పాలి. ఫ్రూట్ మార్కెట్లో మీరు పండ్లు కొనుగోలు చేస్తున్నా...తూకం సరిపోతుందని భావిస్తున్నారా.. చెల్లించే డబ్బులకు సరిపడా వచ్చాయని అనుకొంటున్నారా..అయితే మీరు పప్పులో కాలేసినట్లే..ఎందుకైనా మంచిది మీరు కొన్న పండ్లను వేరే కాటాల్లో వేసి తూకం సరిపోయిందా లేదా చూసుకోండి పట్టణంలో ఉన్న పండ్ల మార్కెట్లో చాలా చోట్ల తూకాల్లో వ్యత్యాసం వస్తోంది. పండ్ల మార్కెట్, మాంసం దుకాణాల్లో ఇలా ప్రతిచోట కల్తీనే..మోసమే..దీంతో డబ్బులకు తగ్గట్టు సరుకులు వినియోగదారుడికి అందక నిలువునా మోసానికి గురవుతున్నారు. అధికారులు తూతూ మంత్రంగానే తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. పట్టనంలో చాలా ప్రాంతంలో పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లు ఉన్నాయి. బెంగుళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు ఫ్రూట్స్ దుకాణాల్లో, ఆర్టీసి బస్టాండు దుకాణాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నిబంధనల ప్రకారం ఆయా వ్యాపారులు ప్రతి ఏడాది తూనిక యంత్రాలకు ముద్ర వేయించాలి. అయితే అత్యధికంగా పండ్ల దుకాణాల్లో రెండేసి తూనిక యంత్రాలను వాడుతూ పరిస్థితులను బట్టి వినియోగదారులను మోసం చేస్తున్నట్లు సమాచారం. మార్కెట్‌లో వ్యాపారుల వద్ద కనిపించే త్రాసులు, పండ్లు వేసిన వైపు ఏదో పేరుతో కనీసం 200గ్రాముల అదనపు బరువు, ఈ మేరకు వినియోగదారునికి బరువు ఎక్కడా నిజమైన కాటాలు ఉండవు. తూకం సరిగ్గా ఉండదు. దాదాపు అందరూ కాటాను పట్టుకునే తూకం వేస్తారు. అక్కడ చేతివాట చూపుతూ ప్రతి ఫలం పొందుతారు. ఎవరైనా ఇదేమని ప్రశ్నించబోతే కాకమ్మ కథలు చెబుతారు. మతిమీరితే మూకుమ్మడిగా తిట్లు పురాణంకు దిగుతారు. ఆ తిట్ల పురాణం వినలేక కొనుగోలుదారులు నోరుమూసికొని వెలుతున్నారు. ఇది పట్టణంలో పండ్ల వ్యాపారుల దోపిడి స్థితి, తోపుడబండ్లపై పండ్ల వ్యాపారులు చేసేవారు మరీ దారుణంగా తయారైంది. పండ్లను సర్దుతున్నట్లుగానే ఉంటారు కనురెప్పమూసిలోపు చూపించిన పండ్లను కాకుండా వేరేపండ్లను కట్టివేస్తారు. పేరుకు చిన్న వ్యాపారంలా కనిపించినా రోజుకు సగటున లక్షల్లో లూటి అవుతోంది. ధరల్లో దగా పడటం వినియోగదారుడి వంతు అవుతోంది. వ్యాపారులు కంప్యూటర్ తూనిక యంత్రాలతో కూడా అక్రమాలకు పాల్పడుతున్నారు. యంత్రాలు డిస్‌ప్లేలో ఆర్పులు చేసి కిలోకి 100నుంచి 200గ్రాములు తగ్గట్టుగా చేస్తున్నారు. అయితే ఇలాంటి వాటిని అధికారులు గుర్తించి సీజ్ చేస్తున్నారు. ఫ్రూట్స్ కాకుండా ప్రధానంగా చేపలు, చికెన్, మటన్‌ల ఇలానే మోసాలకు పాల్పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే నిబంధనలకు విరుద్ధంగా పండ్లను విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సీతారామరాజు జయంతి వేడుకలు



రామసముద్రం, జులై 4 ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు అల్లూరి సీతరామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్షత్రియ సేవాసంఘం ఆధ్వర్యంలో సంఘం పెద్దలు భక్తవత్సరాజు, సీతాపతిరాజు, సుబ్రమణ్యంరాజుల సమక్షంలో క్షత్రియ సేవాసంఘం సభ్యులు రాజంపేట పార్లమెంటు తెలుగుయువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంరాజు, గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రభాకర్‌రాజు, చంద్రవేఖర్‌రాజు కలసి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గోకుల్ సర్కిల్‌లో భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, త్రిమూర్తిరెడ్డి, నరసింహులు, భాస్కర్‌రాజు, ప్రభాకర్‌రాజు, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

వేంపల్లె, జూలై 4, ప్రభాతవార్త ః
అతిసార వ్యాధి పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఎడ్యుకేటరు షఫివున్నీసా బేగం అన్నారు. వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం అతిసార వస్తే తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత గురించి వివరించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులు, లక్షణాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ పి.శ్రీనివాసులురెడ్డి, సూపర్‌వైజరు అరుణాదేవి, ఏఎన్ఎంలు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లలో పరిశుభ్రత పాటించాలి



పులివెందుల రూరల్, జూలై 4, ప్రభాతవార్త ః
హోటళ్లలో ఆహార పదార్థాలు వండే ప్రాంతంలో, తినే ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా హోటళ్లను కమీషనరు రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించాలని, హోటళ్లలో పనిచేసే వ్యక్తులు పరిశుభ్రంగా ఉండి ఆహారాన్ని తయారు చేయాలని తెలిపారు. ఫిల్టర్ నీటిని మాత్రమే ప్రజలకు అందించాలని తెలిపారు. హోటల్‌లో ఆహార పదార్థాలను తనిఖీ చేసి చెడిపోయిన ఆహార పదార్థాలను తీసివేసి వారికి రూ.3వేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, అసిస్టెంట్ ఇంజినీరు ఏక్‌నాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళపై దాడి

కొండాపురం, జూలై 4, ప్రభాతవార్త ః



కొండాపురం పట్టణంలోని సచివాలయం సమీపంలో విజయలక్ష్మి అనే మహిళపై దాడి చేసిన విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్ తెలిపారు. ఓ ఇంటి ఎదురుగా నివాసం గృహాల మధ్య మూత్ర విసర్జన చేస్తుండడంతో విజయలక్ష్మి వారించింది. దీంతో మండలంలోని టి.కోడూరుకు చెందిన బొమ్మిరెడ్డిగారి చంద్ర ఓబుళరెడ్డి, మరో పది మందితో కలిసి విజయలక్ష్మి ఇంటిపై దాడిచేసి ఇంటి అద్దాలు పగలగొట్టారు. అలాగే ఆమెను గాయపరిచారు. చుట్టుపక్కల వారు రావడంతో పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# అల్లూరి జయంతి వేడుకలు

వేంపల్లె, జూలై 4, ప్రభాతవార్త ః
వేంపల్లెలోని వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్2 ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికై ప్రాణాలర్పించడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ అధ్యాపకుడు గంగాధర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత విశేషాల గురించి పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్.నాగలక్ష్మిదేవి, ఎన్ఎస్ఎస్ యూనిట్2 ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మలు మాట్లాడుతూ ఈ తరానికి అల్లూరి సీతారామరాజు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు దేశభక్తి పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

**- పులివెందుల రూరల్ ః** పులివెందులలోని ఆహారవిజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో గురువారం మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ అరుణ, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ అరుణ మాట్లాడుతూ అల్లూరి సీతామరామరాజు పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి అన్నారు. విద్యార్థులు కూడా తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగి లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## యువత అల్లూరి

# అడుగుజాడల్లో నడవాలి

రైల్వేకోడూరు,జులై 4,ప్రభాతవార్త:
ముక్కా వరలక్ష్మి.దేశంలోని యువత అల్లూరి అడుగుజాడల్లో నడవాలని వరలక్ష్మి అన్నారు. గురువారం అల్లూరి 127వ జయంతోత్సవ కార్యక్రమాన్ని స్థానిక టోల్గేట్ వద్దనున్న అల్లూరి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముక్కా వరలక్ష్మి కేక్ కట్ చేసి అల్లూరి యువజన సేవా సమితి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్బంగా వరలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని యువత అల్లూరి అడుగుజాడల్లో నడిచి సంఘసేవ కార్యక్రమాలను నిర్వహించాలని అందుకు అల్లూరి చేసిన కార్యక్రమాలను స్పూర్తిదాయకంగా ఉంచుకోవాలని అన్నారు. అప్పట్లో మన్యం వీరుడు అల్లూరి అడవి బిడ్డల కోసం చేసిన త్యాగం దేశం గుర్తించదని ఇప్పటికి ఎప్పటికీ అల్లూరి మన్యం వీరుడని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. ఇంకా కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ రాజు, ఎన్ఎస్ఆర్, సుబ్బరామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరాజు, తిరుపతి శేఖర్, మాజీ సర్పంచ్ కంచిరాజు రామరాజు, తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127 దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రైల్వేకోడూరు బిజెపి నాయకులు వసతల సురేష్,వాకచర్ల సుబ్బారావు,జయప్రకాష్ నారాయణ వర్మ, పులపుత్తూరి రామ సుబ్బారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, తోట శ్రీనివాసులు ఘనంగా అల్లూరి జన్మదినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారి కేక్ ను తెప్పించి అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి జిందాబాద్, మన్యం వీరుడు జిందాబాద్ అంటూ నినాదాలను హోరెత్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో గర్వించదగ్గ ఏకైక నాయకులు అల్లూరి సీతారామరాజు అని ఆయన ఎప్పటికీ మరవకుండా మదిలో ఆయన సేవలను గుర్తించుకోవాలని వారు పేర్కొన్నారు.



# నీట్ పరీక్షపై సమగ్ర విచారణ జరపాలి



జమ్మలమడుగు, జులై 4, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం నీట్‌పై సమగ్ర విచారణ జరపడంలో విఫలమైందని ఇది లీకుల ప్రభుత్వమని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు తెలిపారు. దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా జమ్మలమడుగులో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు 65 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. పరీక్షల నిర్వహణలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్‌పై నైతిక బాధ్యతగా కేంద్ర విద్యాశాఖామంత్రి రాజీనామా చేయాలన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ నాయకులు సూరి, రాఘవ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## 120 మంది ప్రాణాలు తీసిన

# బోలె బాబాను అరెస్టు చేయాలి



జమ్మలమడుగు, జులై 4, ప్రభాతవార్త:
ఉత్తరప్రదేశ్ అత్రాస్ జిల్లా పులరై గ్రామంలో సూరత్‌సింగ్ అలియాస్ బోలె బాబా సత్సంగ్ పేరుతో నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో బోలె బాబా ప్రసంగం అనంతరం బోలె బాబా నడిచిన పాదాల కింద మట్టిని తీసుకోవాలని సత్సంగ్‌కు వచ్చిన ప్రజలు తోపులాటకు గురై 125 మంది మరణించారు. మృతులలో ఎక్కువ మంది ఆడవారు, చిన్న పిల్లలు ఉండడం బాధాకరమని తెలిపారు. ఈ విషాదానికి కారకులైన ప్రధాన కార్యనిర్వాహకుడు బోలె బాబాను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఇది వరకే బోలా బాబా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆధ్యాత్మిక ముసుగులో ఎన్నో మోసాలకు పాల్పడ్డాడని ఆయనపై తీవ్ర ఆరోపలు ఉన్నప్పటికీ అత్రాస్ జిల్లా పోలీసు శాఖ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే బోలె బాబాను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాము, దివాకర్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

# సచివాలయంలో పిఎం, సిఎంల ఫోటో ఆవిష్కరణ



మదనపల్లె, జులై 4 ప్రభాతవార్త :
తంబళ్ళపల్లె మండలం గుండ్లపల్లె గ్రామంలోని సచివాలయంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల ఫోటోలను ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి సూచనలతో ఫోటోలను ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ కాల నారాయణ, మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ, జనసేన ఇన్‌చార్జ్ గోళ్ళపల్లె సిద్దమల్‌రెడ్డి, శివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అశోక్‌నాయుడు, జయపాల్ నాయుడు, మదుకర్‌నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, ఎమ్మార్పీ మల్లికార్జున, రామచంద్ర, వీరభద్ర, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఏ ఏజెన్సీని రద్దు చేయాలి



మదనపల్లె, జులై 4 ప్రభాతవార్త :
నీట్ పరీక్ష పేపర్ లీకేజిలో బాగమైనటువంటి ఎన్‌టిఏ ఏజెన్సీని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఐక్యవిద్యార్తి సంఘాల పిలుపులో భాగంగా గురువారం పట్టణంలో పాఠశాలల బంద్‌ను నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా అధ్యక్షులు మాదవ్ మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖామంత్రి ధరేంద్రప్రతాప్ రాజీనామా చేయాలని, నీట్ పరీక్షలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బంద్‌ను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నీట్ పరీక్ష లేకేజికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాదికారి వినయ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కమలాకర్, ఎస్ఎప్ఐ జిల్లా నాయకులు వినయ్, ఏఐఎస్ఎఫ్ఐ, ఎస్ఎప్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి

నిమ్మనపల్లె, జులై 4 ప్రభాతవార్త :
మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో గురువారం ఎరువుల, విత్తన దుకాణాలను వ్యవసాయశాఖ జిల్లా అధికారి(ఏడిఏ) శ్రీలత ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల వ్యాపారులు విధిగా ప్రభుత్వ నిబందనలు పాటించాలని స్టాకు రిజిష్టర్లు, బిల్‌బుక్కులు విధిగా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, సిబ్బంది శ్రీకాంత్, కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బాలాజి పర్టిలైజర్స్ దుకాణంలో అనుమతి పొందిన 37.65టన్నుల ఎరువుల అమ్మకాలను నిలపుదల చేయాలని ఆదేశించారు.

# పాడి పశువులకు టీకాలు

నిమ్మనపల్లె, జులై 4 ప్రభాతవార్త :
నిమ్మనపల్లె మండలంలో పశువుల్లో సాధారణంగా కనిపించే చర్మవ్యాధి(బొబ్బల వ్యాధి) నివారణకు మండలంలో పశువులకు టీకాలు వేస్తున్నట్లు వ్యవసాయ అధికారి సురేష్ గురువారం తెలిపారు. ఆయన ఈ సందర్భంగా పశువుల్లో కనిపించే చర్మవ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని ఇప్పటి వరకు 6500డోసుల టీకాలను అందుబాటులో ఉంచిందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు చర్మంమీద బొబ్బలు, దుద్దుర్లు రావడం, అలర్జీ ఉండడం పాల దిగుబడి తగ్గడం, మేత మేయక పోవడం వంటి ఆనారోగ్యసమస్యలు కలిగిన పశువులను గుర్తించి రైతు ఈ టీకాలను వేయించుకోవాలన్నారు.

# వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం





**లక్కిరెడ్డిపల్లె, జులై 04, ప్రభాతవార్త:**

జిల్లాలో అత్యంత ఎనుబడిన ప్రాంతాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నీతి అభియోగ్ కార్యక్రమం ప్రవేశపెట్టారని డిఆర్‌డిఏపిడి మండల న్యూడల్ ఆఫీసర్ సత్యనారాయణ పేర్కొన్నారు. సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక జడ్పీ హై స్కూల్ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎనుకబడిన ప్రాంతాలను ఆర్థికంగా, సామాజికంగా, మానశికంగా అభివృద్ధి బాటలో నడిపించేందుకు సమ్మ లేదా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నీతి అభియోగ్ కార్యక్రమం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం జులై 4వ తేదీ నుంచి సెప్టంబర్ నెల ఆఖరి వరకు దారిద్ర దిగువనున్న వారి స్థితిగతులను 40 అంశాలపై ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు ఆ గ్రామంలో సమస్యలను గుర్తించి ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. డిఎంహెచ్ఓ కొండయ్య మాట్లాడుతూ గ్రామాలల్లో వైద్య సిబ్బంది పర్యవేక్షించి గర్భంతులను, గర్భందాల్చిన వెంటనే ఆ మహిళా పేరుతో రిజిస్ట్రేషన్ చేయిస్తే ఆమె ప్రతి నెల అందాల్సిన టీకాలు, మందులు సకాలంలో అందిస్తామన్నారు. అలాగే గ్రామాలల్లో రోగులు ప్రభలకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఇసిడిఎస్‌పిడి శశికళ మాట్లాడుతూ గర్బవతులకు ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రీషన్ ఫుడ్ను సక్రమంగా అందించాలన్నారు. అంగన్వాడి వర్కర్లు గర్బవతులు వంద శాతం ఫుడ్ అందించాలి గహంపదర్శనత్పని సరిసరిగా నిర్వహించి గర్బవతులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలకు వివరించాలన్నారు.అంగన్వాడీలు గర్బవతుల పేరు నమోదు చేసప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు వారిపై దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల అభివృద్ధిపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్ యూర్టీ ఎంపిడిఓ గురుప్రసాదు సిడిపిఓ రమాదేవి, ఎంఈఓలు యర్రేనాయక్, వెంకటసుబ్బయ్య చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరెడ్డియ్య దేవళంపల్లె కోనంపేట డాక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**మైదుకూరు జులై 4, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య సమరయోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మదిన వేడుకలు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పి.నారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జయంతిని రాష్ట్ర పండుగల జరుపుకొవడం సంతోషంగా ఉందన్నారు.బానిస సంకెళ్ల మధ్య ప్రజలు పడుతున్న కష్టాలకు చలించి బ్రిటీష్ వారిని తరిమి వేయడంలొ విప్లవ వీరుడుగా తోటి అనుచరులతో కలిసి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని తెలియజేశారు. భగవద్గీతలొని పునరపి మరణం, పునరపి జననం అన్న విధంగా సీతారామరాజు ప్రాణాలను లెక్క చేయకుండా బ్రిటీషువారికి ఎదురెళ్లి పొరాడిన వీరుడని కొనియాడారు. తెలుగు అధ్యాపకురాలు అనూరాధ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయనాయకులను ఆదర్శంగా తీసుకొని ధేశభక్తి పెంచుకోవాలని, దేశం కోసం తమ వంతు కృషిగా చక్కటి విద్యతో పాటు కళాశాలకు మరియు తమ గ్రామాలలోని సామాజిక రుగ్మతలను తొలగించుటకు గ్రామాలలొని యువకులతొ కలిసి సామాజిక సేవలొ పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ ఆర్ఆర్‌సి కో-ఆర్డినేటర్ అయ్యవారురెడ్డి, సుబ్బరాయుడు, డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి, డాక్టర్,నరసింహరావు, చిన్నరాయుడు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు భరోసా కల్పించిన చంద్రన్న



**కడప కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**

దివ్యాంగుల జీవితాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భరోసా కల్పించే విధంగా వారికి అందించే పింఛన్లు ఒకే సారి రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచడంతో వారికి మనోధైర్యం కల్పించినట్లయిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు పి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు ఈనెల 1వ తేదీ రూ.6వేలు పింఛను అందించడం సంతోషకరమన్నారు. గురువారం కడప నగరంలో ఆలంఖాన్‌పల్లెలో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోదీ ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర పురోగతిని కాంక్షిస్తూ ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టు రాజధాని అమరావతి త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి బాటలు వేయగల సత్తా నాయుడుకే సాధ్యమన్నారు. గత పాలనలో దివ్యాంగుల సంక్షేమాభివృద్ధిని పూర్తిగా అటకెక్కించడంతో దివ్యాంగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రస్తుత టీడీపీ పాలనలో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసి దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మాతయ్య, దండు టీడీపీ ఇన్‌ఛార్జి నవీన్‌కుమార్, పెన్షన్‌దారులు అంజనమ్మ, దేవి, చెన్నమ్మ, రాధిక, సాలమ్మ, ఓబులమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

## పింఛన్లు అర్హులైన వారికి అందించి న్యాయం చేయండి

**రామాపురం, జులై 4, ప్రభాతవార్త:**



పింఛన్లు అర్హులైన వారికి అందించి న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. మండలంలోని హసనాపురం గ్రామంలో గురువారం సాయంత్రం హసనాపురం, వడ్డేపల్లి, కుమ్మరపల్లి, చీకటివాండ్లపల్లి గ్రామాల్లో పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారులపై ఆయన విచారణ చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన అందరూ నాయకులు ఇటీవల రామాపురం ఎంపీడీవో ప్రభాకర్‌కు పింఛన్లు తమ గ్రామంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఫిర్యాదు చేశారు. పిర్యాదుల మేరకు ఎంపీడీవో అన్నమయ్య జిల్లా కలెక్టర్ డీఆర్‌డీఏ పీడీకి ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ మేరకు గురువారం జేసీ ఆ గ్రామంలోని వడ్డేపల్లి, హసనాపురం, ఎర్రంగివాండ్ల, చీకటివాండ్లపల్లి, కుమ్మరపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి పింఛను లబ్ధిదారులను విచారించారు. పింఛన్ల అక్రమాలపై తమకు వచ్చిన ఫిర్యాదుపై గ్రామస్థులను, లబ్ధిదారులను ఆయన విచారించారు. ఆ గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జునను గ్రామంలోకి వెళ్లి విచారించి నివేదిక పంపాలన్నారు. యర్రంగి వాండ్లపల్లిలో ఒకే కుటుంబంలో ఏడు పింఛన్లు వస్తున్నట్లు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ, ఇన్‌ఛార్జి వీఆర్వో ఫాతిమా, ఎంపీడీవో కార్యాలయం ఏవో రవికుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ రామ్మోహన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భారత న్యాయ సంహితలో మహిళలకు మరింత భరోసా



**పులివెందుల, జూలై 4, ప్రభాతవార్త :**

భారత న్యాయ సంహితలో మహిళలకు మరింత భరోసా కలుగుతుందని జిల్లా లీగల్ ప్రొబేషన్ ఆఫీసర్ సునీతరాజు అన్నారు. పులివెందులలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో భారత న్యాయ సంహిత 100రోజుల యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులకు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బాలమద్దిలేటి మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు అండగా ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ పేరును ప్రస్తుతం భారత న్యాయ సంహిత అనే పేరుగా మారుస్తూ 358సెక్షన్‌లను 20 అధ్యాయాలుగా చేసి 20నేరాలను అదనంగా చేర్చారన్నారు. తద్వాఆరా కేసులు సత్వరం పరిష్కారం అయ్యే అవకాశం ఉండడంతో పాటు బ్రిటిష్‌కాలం నుండి అమలులో ఉన్న శిక్షలలో మార్పులు తెచ్చి భారత ప్రభుత్వం నేటి కాలానికి అనుగుణంగా మార్పులు, చేర్పులు చేసిందన్నారు. కావున కొత్త చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు



**పీలేరు, జూలై 04 ప్రభాతవార్తః**

దోమల వద్దిని అడ్డుకట్ట వేయడానికి అందరూ బాధ్యత వహించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. దోమల నియంత్రణలో భాగంగా గురువారం డాక్టర్ వేణుగోపాల్ సిబ్బందితో కలిసి పట్టణ పరిసర ప్రాంతాలలోనీటి నిల్వలైన చెరువుల్లో గంబుసియ చేప పిల్లలను వదిలారు. దోమ సంతతి వద్ది చెందే కీలక దశలో ఒక్కటైన నీటిలోని లార్వాలను ఈచేపలు ఇష్టంగా తినడం వల్ల దోమల వద్దిని భారీగా నిర్మూలించవచ్చునని, దోమల వల్ల విజంభించే వ్యాధుల నియంత్రణకు గంబుషియ చేప పిల్లల్ని నీటిలో వదిలే విధానం. దోమల నియంత్రణ చర్యల్లో ఉత్తమ పద్ధతిని దోమకాటు వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడు వాపు , బోద వ్యాధి నియంత్రణకు ఫ్రైడే- డ్రేడే కిటికీలకు మెస్ అమర్చడం, నీటి నిల్వలపై మూతలు ఉంచడం పరిసరాలు పరిశుభ్రత పాటించడం మొదలగు చర్యలు, వ్యాధుల నియంత్రణకు దోహదం చేస్తాయని అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారులు, విద్యాసాగర్, ముజీబ్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా జూనియర్ పుట్‌బాల్ జట్లు ఎంపిక



**మదనపల్లె, జులై 4 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లా జూనియర్, సబ్‌జూనియర్ పుట్‌బాల్ జట్టుకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ సభ్యులు మురళీధర్, కమలేష్, మహేంద్రనాయక్, నరేష్‌లు తెలిపారు. పట్టణ సమీపంలోని పోతబోలు వద్ద ఉన్న శ్రీవేద పాఠశాలలో ఈ జట్లు ఎంపిక జరిగిందన్నారు. ఇక్కడ ఎంపికైన జూనియర్ బాలికల జట్టు శనివారం నుంచి అనంతపురం జిల్లా ఆర్‌టిటిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారన్నారు. సబ్‌జూనియర్ బాలికల జట్టు ఆగస్టులో తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ జట్లు ఎంపిక కార్యక్రమానికి శ్రీవేద పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రతిభ కనపరిచిన వారిని అభినందించారు.

## అల్లూరి సీతారామరాజు ఆదర్శ ప్రాయులు

**కడప కార్పొరేషన్, జులై 4, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం వీరుడు శ్రీఅల్లూరి సీతారామరాజు ఈతరం యువతకు ఆదర్శప్రాయులని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడని ఆయన త్యాగాన్ని కొనియాడారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి అని కీర్తించారు. ఏటా జులై 4 అల్లూరి జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతాళ రమేష్, ఆహ్వాన కమిటీ సభ్యుడు హాజీ హుసేన్‌బాషా, కడప టీడీపీ యువనాయకుడు అబ్దుల్, రాష్ట్ర ఖురేషి సంఘం నాయకులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణత అభియాన్‌పై సమీక్ష

**రైల్వేకోడూరు, జులై 4, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు మండలములోని తాసిల్దార్ కార్యలయంలో పది డిపార్టమెంట్ల ఆ ధ్వర్యంలో అస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణత అభి యాన్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా దోమ పీ డి మద్దిలేటి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మూడు మండలాలలో ఆరు అంశాలపై జరుగుతున్నదని ఇందులో 10 శాఖలకు సంబంధించిన అధికారులు ఉంటారని తెలపారు.ముఖ్యంగా వ్యవసాయం, వెలుగు, ఐసిడిఎస్, ఆర్డబ్ల్యాఎస్ శాఖలలో సమ్మేళత విభాగాలను చర్చించుకున్నట్లు వారు తెలిపారు.ఇందులో సంపూర్ణత అభియాన్ ద్వారా ఎన్నో ముఖ్యంశాలను పొందుపరుస్తారి అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలకోట రత్నమ్మ,సర్పంచ్ శివయ్య, ఎంపీటీఈ మహేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో యు ఒ పి ఆర్ డి నాగార్జున సిడిపిఓ సౌభాగ్యమ్మ,ఉపాధి హామీ ఏపీవో కోటపాటి ఉమామహేశ్వరరావు,వెలుగు రవి,ఆర్డబ్ల్యాఎస్ అధికారి రమేష్,వ్యవసాయ అధికారి సుధాకర్,హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ బ్రహ్మకుమూరి పాల్గొన్నారు.

## సి.రామచంద్రయ్యను కలిసిన మూర్తి వెంకటేశ్వర్లు

**మైదుకూరు రూరల్,జులై 04,ప్రభాతవార్త:**



శాసనమండలి సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసి కడపకు విచ్చేసిన సీనియర్ టీడీపీ నేత సి.రామచంద్రయ్యకు మైదుకూరు మండలంలోని విశ్వనాథపురం గ్రామ నివాసి మూర్తి వెంకటేశ్వర్లు మరియు పోకల సుబ్బరాయుడు తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వానికి వారి సూచనలు, సలహాలు, ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఫార్మా సిస్టల సమస్యలు, ఫార్మా సిస్టల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల పైన చర్చించి ప్రభుత్వ ఖాళీలపై భర్తీ చేయాలని కోరారు.

## ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**బద్వేలు, జూలై 4 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్, విద్యాదర్ తెలిపారు. గురువారం అట్లూరు మండలంలో నిర్వహించిన డెమొక్రటిక్ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యను ప్రభుత్వం వెంటే పరిష్కరించాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఇవ్వాలన్నారు. అంతేకాక పభ్రుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జీవో నెం.117ను రద్దు చేయాలని, ఉన్నత పాఠశాలలో విలీనమైన 3, 4, తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలకు పంపాలని , ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 10 దాటితే ఇద్దరు ఉఆపధ్యాయులను నియమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, ఇతర విద్యాసామాగ్రిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే ఉపాధ్యాయులపై అసవసర యాప్‌ల భారాన్ని కేవలం పిల్లల చదువుకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్న ఉపాదా య్యయులకు పీజీటీ హోదాను కల్పిస్తూ ప్రతి హైస్కూల్ ప్లస ్‌లో ప్రిన్సిపల్ పోస్టును కేటాయించా లని కోరారు. పై సమస్యలను ప్రభుత్వం వీలైనంత తొం దరగా పరిష్కరించాలని కోరారు.

## బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలి

**కమలాపురం, జులై 4, ప్రభాతవార్త:**

కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుత్తా మారుతీ మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తండ్రి పుత్తా ఎల్లారెడ్డి కుమారుని జ్ఞాపకార్థం పదో తరగతిలో మండల స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచి చదువును అభ్యసించాలని తెలిపారు. చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని విద్యార్థులంతా వాటిని వినియోగించుకోవాలన్నారు.



## ఎమ్మెల్సీని కలిసిన బద్వేలు జనసేన నాయకులు



**బద్వేలు , జూలై 4 ప్రభాతవార్త :**

ఎమ్మెల్సీ గా ఎన్నికైన పిడుగు హరిప్రసాద్‌ను బద్వేలు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బసివి రమేష్ కలిసి సత్కరించారు. జనసేన పార్టీ అదినేత పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శిగా ఉంటూ సేవలందించిన పిడుగు హరిప్రసాద్‌ను ఈ మద ్య పెద్దల సభకు ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బసివిరమేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ అనుభవం నేర్పిన రాజకీయ గురువులాంటి పిడుడు హరిప్రసాద్‌ను మా అధ్యక్షులు జనసేన అదినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీ గా ఎన్నుకోవడం హర్షనీయమన్నారు. గురువారం పిడుగు హరిప్రసాద్‌ను కలిసి సన్మానించడం జరిగిందని, జిల్లా జనసేన పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని, నియోజకవర్గంలోని కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేసి బలాన్ని పెంచాలని ప్రజలకు ప్రభుత్వాన్ని, పార్టీ దగ్గర అయ్యేల సూచనలు చేయాలని ఎమ్మెల్సీ వివరించినట్లు బసివి రమేష్ తెలిపారు.


వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

**అన్నమయ్య జిల్లా**

రాయచోటి కలెక్టరేట్, రాయచోటి అర్బన్, రాయచోటి క్రైం, బి.కొత్తకోట, గుర్రంకొండ, కలకడ, కురబలకోట, పెద్దమండెం, సుండుపల్లె, మంగంపేట

**కడప జిల్లా**

కడప కలెక్టరేట్, కడప అర్బన్, వల్లూరు, చెన్నూరు, కాశినాయన, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, యర్రగుంట్ల

మీ పూర్తి బయోడేటాతో 8వ తేది సోమవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086